# రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

## జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి

చంద్రుగొండ ,18 జూన్ (ప్రజా పత్రిక): నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో విత్తనాలను విక్రయిస్తున్న ఐదుగురి ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ 12 లక్షల రూపాయల విలువైన పత్తి, మిర్చి, విత్తనాలను స్వాధీనం చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సుజాతనగర్ గ్రామానికి చెందిన విత్తన షాపు యజమాని నిబంధనలకు విరుద్ధంగా జ్యుడీషియల్ పరిది దాటి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారులోని కొంతమంది రైతులకు విత్తనాలు మొబైల్ వాన్ ద్వారా విక్రయిస్తుండగా. సమాచారం అందుకున్న అగ్రికల్చర్ ఏవో జి వినయ్ అట్టి ప్రాంతానికి చేరుకొని అనుమతులు పరిశీలించగా వారి వద్ద ఎలాంటి రసీదులు, అనుమతులు, లేకపోవడంతో వెంటనే పోలీసు వారికి ఫిర్యాదు చేయడంతో వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విత్తనాలను విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని. వారి వద్ద నుంచి 105 పత్తి విత్తనాల ప్యాకెట్లు, 1025 మిర్చి విత్తనాల ప్యాకెట్లను, స్వాధీనం చేసుకొవడం జరిగిందన్నారు. విత్తనాల విలువ రూ 12,73,250 అని తెలిపారు. అధిక దిగుబడుల పేరుతో బెండలపాడు గ్రామానికి చెందిన కారం అన్వేష్, ఎనుక వీరభద్రం వీరి ఇరువురు సుజాతనగర్ గ్రామానికి చెందిన భూక్య శివ నాయక్, బానోతు సాయి దుర్గాప్రసాద్, భూక్య యోగా నంద్, లు వ్యవసాయ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మొబైల్ వ్యాన్ ద్వారా విత్తనాలు విక్రయాయిస్తున్నారన్నారు. ఏవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురుపై కేసు నమోదు చేసి. విత్తనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. రైతులు కూడా దళారులను నమ్మి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు అనుమతులు ఉన్న షాపుల్లోనే విత్తనాలు ఎరువులను కొనుగోలు చేయాలన్నారు అలాగే కొనుగోలు చేసిన వాటికి సంబంధించిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తీసుకున్న బిల్లులు




పంట చేతుకొచ్చేంత వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు విక్రయిస్తామని వస్తే వెంటనే అగ్రికల్చర్ వారికి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్..!!

## 10 మంది బాలురు,10 మంది బాలికల విద్యార్థులు ఎంపిక

## పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీరామ్ రఘుపతి

చిట్యాల ,18 జూన్ (ప్రజా పత్రిక): రాష్ట్రంలోని హకింపేట,కరీంనగర్ అదిలాబాద్ క్రీడా పాఠశాలలో 4వ తరగతి విద్యార్థుల ప్రవేశ ఎంపిక ప్రక్రియ బుధవారం ఉత్సవంగా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ జరిగాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి తెలిపారు.క్రీడా పాఠశాలలో ప్రవేశ పరీక్షలకు చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లకు విద్యార్థులు తరలిరాగా ఉత్సాహంగా జరిగాయని చిట్యాల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానో ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ దొరకడం ఒక వరమని దాని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని రఘుపతి అన్నారు.మండలంలో ఉన్న వివిధ గ్రామాల నుండి 55 మంది విద్యార్థులు మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కు హాజరైనారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వచ్చిన విద్యార్థులకు 9 క్రీడ అంశాలలో ఫిజికల్ టెస్టులను నిర్వహించి మండలం నుండి పదిమంది బాలురను పదిమంది బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి వచ్చిన విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్లను అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి ,ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్ గౌడ్, నూకల లింగయ్య,తెడ్డు సరూప రాణి, గాజర్ల శ్రీనివాస్,ఉమా ,సంగా రఘుపతి ,ఉపాధ్యాయులు సదయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# లింగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే చేసే అభివృద్ధి చూసి వోర్వలేక ఆరోపణలు చేస్తున్న కందుల సంధ్యారాణి

## మా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జోలికి వస్తె ఖబడ్దార్ కె జగన్ మోహన్ రావు అర్షణపెల్లి శ్రీనివాస్ (లీడర్)



రామగుండం,18 జూన్ (ప్రజా పత్రిక): ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ఆరోపణలు చేసే ముందు కందుల సంధ్యారాణి ఒకసారి ఆలోచించుకోవాలి ఈ లింగాపూర్ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేయడానికి ప్రదాన కారణం సంధ్యారాణి, జెడ్పిటిసిగా కందుల సంధ్యారాణి సర్పంచ్ గా అర్షణపెల్లి మల్లేశ్వరి ఉన్నప్పుడు ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ వీరందరూ ఒకే పార్టీ ప్రభుత్వం లో ఉండి ఈ గ్రామాన్ని కార్పొరేషన్ లో విలీనం చేశారు అప్పుడు మీరు ఎక్కడికి పోయినారు ఇప్పుడు ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి మా అమాయకపు లింగాపూర్ ప్రజలను ఇంకా మోసం చేస్తున్నారు లింగాపూర్ గ్రామ ప్రజలపై ప్రేమ ఎందుకు కలిగిందో ఆలోచించుకోవాలి లింగాపూర్ ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కై పోరాటం చేస్తే ఒక్కరోజు కూడా వారికి సపోర్ట్ గా నిలిచింది లేదు అదేవిధంగా లింగాపూర్ గ్రామం కార్పొరేషన్ లో విలీనం అయినప్పుడు అక్కడ ఉన్న కొంతమంది నాయకులు జేఏసీగా ఏర్పడి లింగాపూర్ గ్రామాన్ని లింగాపూర్ ప్రజలతో కలిసి పోరాటం చేసి మళ్లీ గ్రామపంచాయతీగా ఉండే విధంగా సాధించుకున్నారు అప్పుడెందుకు లింగాపూర్ ప్రజలకు సపోర్టుగా మీరు నిలవలేదు అప్పుడు మీకు ప్రశ్నించే ఆలోచన లేదా ఎందుకంటే మీరే లింగాపూర్ గ్రామాన్ని కార్పొరేషన్ లో విలీనం చేసేలా చేసింది మీరే కాబట్టి ఈరోజు ఎమ్మెల్యే చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేసిందని ఆరోపణలు చేస్తున్నారు ఇది మీ స్థాయికి తగదు ఊరు ప్రజల కోసం ఏ రోజు కూడా మీరు పోరాటం చేసింది లేదు 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో లింగాపూర్ గ్రామాన్ని సింగరేణికి తాకట్టు పెట్టి మీరు కోటీశ్వరులు అయ్యారే తప్ప లింగాపూర్ గ్రామ ప్రజలకు మేలు చేసింది ఏమి లేదు ఇప్పటికైనా మీరు మాట్లాడే ముందు మాట జాగ్రత్తగా ఉంచుకోండి మీరు ఒక మహిళ అని ఏమీ అనకుండా ఊరుకుంటున్నాం ఎవరిని కానీ మాట అనే ముందు మీ నోరు జాగ్రత్తగా ఉంచుకోవాలని నీ స్థాయి ఏమిటి అని ఆలోచించుకొని మాట్లాడాలని హెచ్చరించారు ఇక ముందు మా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జోలికి వచ్చినా నోరు జారిన ఖబడ్దార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కటికనేని జగన్ మోహన్ రావు అర్షణపెల్లి శ్రీనివాస్ (లీడర్ )అర్కుటి రాయమల్లు యాదవ్ అడిచేర్ల చంద్రమౌళి ఎనగందుల సంతోష్ కాంపెల్లి చంద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# వీధిలో వేధింపులు - షీ టీం 'ఆపరేషన్'తో యువకుడి అరెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,18 జూన్ (ప్రజా పత్రిక): కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామవరం మాతా శిశు హాస్పిటల్ సమీపంలోని బస్టాప్ వద్ద ఇటీవల ఒక యువతి వేదింపులకు గురవుతుండడంతో, బాధితురాలు షీ టీంను సంప్రదించింది. బుధవారం రోజు షీ టీం ఎస్సై రమాదేవి మఫ్టీ లో ప్రత్యేకంగా వెళ్లి పక్కా ప్రణాళికతో తగిన జాగ్రత్తల మధ్య అతనిను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం వెంటనే టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్కడి సీఐ ప్రతాప్ కు పూర్తి వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రమాదేవి మాట్లాడుతూ –"మహిళలను ఎవరైనా వేధిస్తున్నారని సమాచారం అందిన వెంటనే మేము అక్కడకు చేరుకుంటాం. తప్పక వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మహిళల భద్రత మా బాధ్యత," అని స్పష్టం చేశారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలు అలాంటి వేధింపుల పాలవుతుంటే తక్షణమే షీ టీంను సంప్రదించాలని సీఐ సూచించారు.

# వందల సంవత్సరాల బ్రహ్మసూత్ర శివలింగానికి పూజలకు అభిషేకాలకు

వరంగల్ ,18 జూన్ (ప్రజా పత్రిక): వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం అర్వపల్లి గ్రామంలో కొన్ని వందల సంవత్సరాల నుండి బ్రహ్మసూత్ర శివలింగం భూమిలో కూడుకొని పోయి పూజలకు అభిషేకాలకు మరియు అర్చనలకు నోచుకోక ఉండగా కొందరు భక్తులు మరియు హనుమాన్ స్వాములు భూమి నుండి కొంచెం బయటకు తీయడం జరిగింది. శివలింగానికి నీడ లేక ఎండకు వానకు తడుస్తూ చుట్టూ ప్రక్కల అపరిశుభ్రంగా ఉండగా, అర్వపల్లి గ్రామానికి చెందిన ఆకుల రామకృష్ణ తండ్రి మొగిలి, అక్కడికి చేరుకొని ఎలాగైనా శివలింగానికి నీడ వేయాలని గుడి కట్టించాలని ప్రక్కన ఉన్న హనుమాన్ స్వాముల గుడి పూర్తి చేయాలని సంకల్పించగా, బ్రహ్మసూత్ర శివలింగం మరియు హనుమాన్ గుడులను రామకృష్ణ తన సొంత ఖర్చులతో సుమారు రెండు లక్షల పై ఖర్చుతో గుడి నిర్మించి, ఆకుల రామకృష్ణ అనుష దంపతుల చేతుల మీదుగా మొట్టమొదటిసారి వేద పండితులు కేశవాచార్యులు మరియు వారి బృందంతో బ్రహ్మసూత్ర శివలింగం కు అభిషేకాలు అర్చనలు మరియు హెూమాలు మరియు హనుమాన్ ధూప దీప నైవేద్యములు అర్చన జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల మొగిలి పద్మ, ఆకుల రామకృష్ణ అనూష, ఆకుల రాజు మానస , దూలం సంధ్యారాణి, గ్రామ ప్రజలుమరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రంగ రంగ వైభవంగా కనుల పండుగగా పూజలు నిర్వహించడం జరిగింది.





# ఒలంపిక్ రన్ ప్రారంభిన ఎమ్మెల్యే

## షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు శంకుస్థాపన ఎమ్మెల్యే,

పాల్వంచ,18 జూన్ (ప్రజా పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ శ్రీనివాస్ కాలనీ, మినీ స్టేడియం లో ఒలంపిక్ రన్ లో భాగంగా జెండా ఊపి ఒలంపిక్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే. అనంతరం 70 లక్షల వ్యయంతో నూతనంగా మూడు షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు. ఈ కార్యక్రమంలో డి వై అండ్ ఎస్ ఓ పదమారెడ్డి,కొత్వాల శ్రీనివాసరావు , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతరాములు, ఒలంపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్, వైస్ ప్రెసిడెంట్లు వై వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆదినారాయణ , శ్రీధర్ ,ట్రెజరర్ కాశి హుస్సేన్ లో పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి బియ్యం అందించిన సామాజిక సేవ అధ్యక్షుడు ఎలుక పెల్లి శ్రీధర్



వరంగల్,18 జూన్ (ప్రజా పత్రిక): వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మమైదాన్ కి చెందిన కొయ్యడ లక్ష్మణ్ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందినవారు వారి కుటుంబ సభ్యుల పరిస్థితిని గమనించి, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మిత్రుడు కవి గారి సహాయ సహకారంతో ఈ రోజు సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో 25,కేజీల బియ్యం బ్యాగును సంస్థ వ్యవస్థాపకులు ఎలుకపెల్లి శ్రీధర్, లక్ష్మణ్ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ క్రమంలో అధ్యక్షుడు,ఎలుక పెల్లి శ్రీధర్, జూపాక సురేష్, ఎలుక పెల్లి అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి పట్టణంలో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్షేత్రస్థాయి పరిశీలన




రామగుండం,18 జూన్ (ప్రజా పత్రిక): ఎన్ టి పి సి పట్టణంలోని ప్రధాన రహదారి మరియు జాతీయ రహదారుల పక్కన సర్వీస్ రోడ్ల లేనిదునకు ప్రజలు రోజు రోజుకూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను నేరుగా తెలుసుకోవడానికి మరియు పరిష్కారం చూపించేందుకు నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ స్వయంగా రంగంలోకి దిగి ఉదయం నుంచి ఆయన సంబంధిత ప్రాంతాలను సందర్శించి, ప్రధాన రహదారి వెంబడి సర్వీస్ రోడ్ల అవసరాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తన వెంట రోడ్, బిల్డింగ్స్ (ఆర్, బి), మునిసిపల్, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ రోడ్లు లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా పెరిగాయి. అనేక మంది ప్రజలు బలైపోయారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. సత్వరమే సర్వీస్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కొత్త ప్రణాళికలను రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. రహదారుల వెడల్పు పెంచడం ద్వారా ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపించగలం," అని పేర్కొన్నారు.అలాగే, సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సర్వేలు వేగవంతం చేయాలని రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించాలనీ ప్రజల భద్రతకు ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలనీ సూచించారు. ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడమే తన ధ్యేయమని, ప్రజల సంక్షేమమే తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అసిఫ్ పాషా తదితరులు ఉన్నారు.

